


అర్జున్
# సమాచారం

PRGI NO: TGTEL/25/A5314

www.arjunsamaachaaram.in


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




మంచిర్యాల | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | శుక్రవారం 14, ఆగస్టు 2026 | సంపుటి :1 సంచిక : 215 | పేజీలు : 8 , వెల.2.00



జమ్మూ కశ్మీర్‌లో గంటల

## వ్యవధిలో మళ్లీ భూ ప్రకంపనలు

జమ్మూ కశ్మీర్ లడఖ్‌లోని లేహ్‌లో మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి. గురువారం ఉదయం 9.54 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.3గా నమోదయింది. భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ (ఎన్‌సీఎస్) వివరించింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని వెల్లడించింది.

2




ఝార్ఖండ్ పేపర్ లీక్‌పై

## విద్యార్థుల నిరసనలు.. 600 మందిపై కేసు

ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంబంధించి పోలీసులు తాజాగా 600 మందిపై కేసు నమోదు చేశారు. కేసు ఎదుర్కొంటున్న వారిలో 500 మంది గుర్తు తెలియని విద్యార్థులు కూడా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో పేపర్ లీక్స్ ఉదంతాలకు నిరసనగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమాలు ప్రస్తుతం 20వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి.

2



2

మీరు చేయలేకపోతే మేమే

## చేస్తాం.. లేబుల్స్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు హెచ్చరిక..

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. ‘మీరు చేయలేకపోతే మేమే చేస్తాం’ అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.



కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే

# మైనారిటీలకు సంక్షేమం

కొందరు 4శాతం రిజర్వేషన్లపై కోర్టు మెట్లెక్కారు

ఇంటింటికీ వెళ్లి ఓట్ల గల్లంతును పరిశీలించండి

మైనార్టీల ప్రతిభా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ముస్లిం మైనారిటీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు కొన్ని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ముస్లింలకు కాంగ్రెస్ 4 శాతం రిజర్వేషన్లు కల్పించిందని, వీటిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల రద్దు కోసం అత్యున్నత న్యాయస్థానాల వరకూ వెళ్లారని ముఖ్యమంత్రి విమర్శించారు. అయినా చిత్తశుద్ధితో కాంగ్రెస్ అమలు చేసిందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మైనారిటీల ప్రతిభా సదస్సుకు సీఎం రేవంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మైనారిటీలకు అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీ రిజర్వేషన్లకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యతిరేకమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ నేతృత్వంలోనే మైనారిటీలకు సంక్షేమం అందుతోందని చెప్పారు. కాంగ్రెస్ అంటేనే సెక్యులర్ పార్టీ అని, హిందూ, ముస్లింలను రెండుకళ్లలా చూస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపైనా ముఖ్యమంత్రి విమర్శలు గుప్పించారు.

## సభలో తొలిసారి వందేమాతరం

# ఆరు చరణాల ఆలాపన...


2లో

జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా

ఉభయ సభలు

నిరవధికంగా వాయిదా

ముగిసిన వర్షాకాల సమావేశాలు



యూనిటీ మాల్ ఒప్పందంపై

## విచారణ జరగాలి



2

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు.



2

## ఖర్గే ర్యాలీ తరువాత మైదానంలో ‘శుద్ధి’.. మండిపడ్డ కాంగ్రెస్ ప్రెసిడెంట్

అభివృద్ధి కోసమే సీఎంకు

## మద్దతిచ్చా..



2

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా ఈరోజు(గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు.

## ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు: సీఈవో సుదర్శన్ రెడ్డి



2

## జగన్ హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు: యెన్నం శ్రీనివాస్ రెడ్డి



2

అర్జున్ సమాచారమ్

# సభలో తొలిసారి వందేమాతరం ఆరు చరణాల ఆలాపన...

### జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా

### ఉభయ సభలు నిరవధికంగా వాయిదా

### ముగిసిన వర్షాకాల సమావేశాలు

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా గురువారం లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. ఈ రోజు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత సభ్యులంతా కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సమావేశానికి ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్‌తోపాటు సభ్యులంతా హాజరయ్యారు. జాతీయ గీతంలోని ఆరు చరణాలను పూర్తిగా ఆలపించిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేశారు. దీంతో వర్షాకాల సమావేశాలు ముగిసినట్లు అయింది. వందేమాతరం గీతాన్ని చట్టపరంగా రక్షణ కల్పించే శాసనానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేసిన కొన్ని రోజులకే లోక్‌సభలో ఈ పరిణామం చోటు చేసుకుంది. జాతీయ గీతాన్ని ఆలపించడాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా నిరోధించడం శిక్షార్హమైన నేరమని ఈ చట్టం స్పష్టం చేస్తోంది.





తద్వారా దీనికి జాతీయ గీతంతో సమానమైన చట్టపరమైన హోదా లభించినట్లు అయింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకావిష్కరణ, గవర్నర్ల ప్రసంగం వంటి సందర్భాల్లో వందేమాతరంలోని ఆరు చరణాలను ఆలపించాలని జనవరి 28వ తేదీన కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో సుస్పష్టం చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20వ తేదీన ప్రారంభమై.. ఆగస్టు 13వ తేదీతో ముగిశాయి. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్రం విద్య శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతోపాటు విద్య వ్యవస్థలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళన బాట పట్టింది. జులై 20వ తేదీన వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆ రోజు చలో పార్లమెంట్ యాత్రకు సీజేపీ పిలుపునిచ్చింది. ఈ యాత్రకు ఢిల్లీ పోలీసులు అనుమతి నిరాకరించారు. అలాగే భారీగా పోలీసులను మోహరించారు. ఈ యాత్రను సీజేపీ చేపట్టింది. ఈ యాత్రలో భారీగా యువత పాల్గొంది. వారిపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. దీంతో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం చోటు చేసుకున్న వరుస పరిణామాల నేపథ్యంలో కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. అదే విధంగా పార్లమెంట్‌లో యాంటీ పేపర్ లీక్ బిల్లుతోపాటు పలు బిల్లులు ఆమోదం పొందాయి. అయితే ఢిల్లీలో యువతపై జరిగిన లాఠీ ఛార్జ్‌కు ఎవరు ఆదేశాలు ఇచ్చారో సభలో ప్రకటన చేయాలంటూ కేంద్రాన్ని ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో సభలో దాదాపుగా వాయిదాల పర్వం కొనసాగింది. చివరకు ఈ రోజు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

## జమ్మూ కశ్మీర్‌లో గంటల వ్యవధిలో మళ్లీ భూ ప్రకంపనలు

శ్రీనగర్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

జమ్మూ కశ్మీర్ లడఖ్‌లోని లేహ్‌లో మళ్లీ భూ ప్రకంపనలు వచ్చాయి. గురువారం ఉదయం 9.54 గంటలకు భూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై దాని తీవ్రత 4.3గా నమోదయింది. భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ (ఎన్‌సీఎస్) వివరించింది. ఈ భూకంపం వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం కానీ జరగలేదని వెల్లడించింది. అయితే గురువారం ఉదయం 6 గంటలకు భూప్రకంపనలు వచ్చాయని తెలిపింది. దీని తీవ్రత 5.5గా నమోదు అయిందని పేర్కొంది. కేవలం నాలుగు గంటల వ్యవధిలో ఈ భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. లడఖ్ తరచూ భూకంపాలు సంభవించే ప్రాంతంగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఝార్ఖండ్ పేపర్ లీక్‌పై విద్యార్థుల నిరసనలు.. 600 మందిపై కేసు

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసన కార్యక్రమానికి సంబంధించి పోలీసులు తాజాగా 600 మందిపై కేసు నమోదు చేశారు. కేసు ఎదుర్కొంటున్న వారిలో 500 మంది గుర్తు తెలియని విద్యార్థులు కూడా ఉన్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో పేపర్ లీక్స్ ఉదంతాలకు నిరసనగా విద్యార్థులు నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. నిరసన కార్యక్రమాలు ప్రస్తుతం 20వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఉద్రిక్తత పరిస్థితులు కనిపించాయి. విద్యార్థులను అదుపు చేసేందుకు పోలీసులు బ్యాటన్ చార్జ్ చేశారు. వాటర్ క్యానన్, భాష్పవాయువును ప్రయోగించారు. పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా మరుసటి రోజు బీజేపీ రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. పరీక్ష నిర్వహణ విషయంలో ప్రభుత్వం తమ డిమాండ్స్‌కు తలొగ్గే వరకూ నిరసనలు విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేస్తున్నారు. జేపీఎస్సీ-జేఎస్ఎస్సీ మంచ్ ఆధ్వర్యంలో రాంచీలోని జైపాల్ సింగ్ ముండా స్టేడియం వద్ద నిరసనలు కొనసాగుతున్నాయి. పరీక్ష నిర్వహణలో మరింత పారదర్శకత తీసుకురావాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. పేపర్ లీక్ ఆరోపణలు ఉన్న పలు పరీక్షలను రద్దు చేయాలని కోరుతున్నారు. సీబీఐ లేదా ఇతర రాష్ట్రాల మాజీ జడ్జిలతో స్వతంత్ర దర్యాప్తు నిర్వహించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, విద్యార్థుల డిమాండ్స్‌ను ప్రభుత్వం మరో వారంలోపు నెరవేర్చకపోతే తాను నిరాహార దీక్షకు దిగుతానని మాజీ ముఖ్యమంత్రి రఘుబర్ దాస్ బుధవారం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా 1200 యూనివర్సిటీల్లో తామూ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్టు ఏబీవీపీ కూడా తెలిపింది.

## మీరు చేయలేకపోతే మేమే చేస్తాం.. లేబుల్స్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు హెచ్చరిక..

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అధిక మోతాదులో ఉప్పు, చక్కెర, సంతృప్త కొవ్వులు ఉండే ఆహార పదార్థాల ప్యాకెట్‌లపై లేబుల్స్ ఏర్పాటు చేసే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు గురువారం గట్టి హెచ్చరిక చేసింది. 'మీరు చేయలేకపోతే మేమే చేస్తాం' అంటూ కేంద్రానికి తేల్చి చెప్పింది. ప్రజల ఆరోగ్యానికి, ముఖ్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో కార్పొరేట్ ఒత్తిళ్లకు తలొగ్గకూడదని స్పష్టం చేసింది జస్టిస్ జేబీ పర్దీవాలా, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశంపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఆహార పదార్థాలపై హెచ్చరిక లేబుల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ (ఖీుూూూ×) వ్యవహరిస్తున్న తీరుపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అధిక చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వుల గురించి అవగాహన కలిగించేందుకు ప్యాకెట్‌ల ముందు భాగంలో స్పష్టమైన హెచ్చరికలు ఉండాలని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. ఈ విషయంలో ఆహార పరిశ్రమ అభ్యంతరాలను మాత్రమే ఎఫ్ఎస్ఎస్ఏఐ పరిగణనలోకి తీసుకుందన్నారు ఆహార ప్యాకెట్లపై హెచ్చరిక గుర్తులకు బదులుగా అదనపు చక్కెర, సంతృప్త కొవ్వులు, ఉప్పు మొదలైన వాటిని రోజుకు ఎంతో తీసుకోవచ్చో పట్టిక రూపంలో చూపించే విధానాన్ని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది. అయితే ఈ విధానం వినియోగదారులకు అవసరమైనంత అవగాహన అందించదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో కేంద్రం తీసుకున్న చర్యలపై సుప్రీంకోర్టు ప్రశ్నలు సంధించింది. గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదని, ఇప్పటివరకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుందని ధర్మాసనం ప్రశ్నించింది. హెచ్చరిక లేబుల్స్ వల్ల ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం పడుతుందని తయారీదారులు అభ్యంతరం వ్యక్తం చేయవచ్చని కోర్టు పేర్కొంది అయితే తాము తినే ఆహారంలో ఎంత చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు ఉందో తెలుసుకునే హక్కు వినియోగదారులకు ఉందని స్పష్టం చేసింది. హెచ్చరిక ఉన్నప్పటికీ ఉత్పత్తిని కొనాలా, వద్దా అనే తుది నిర్ణయం వినియోగదారుడిదేనని తెలిపింది. హెచ్చరిక లేబుల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనపై చర్యలు తీసుకునేందుకు కేంద్రానికి సుప్రీంకోర్టు రెండు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణ సమయంలో అవసరమైతే తుది ఆదేశాలు జారీ చేస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఖర్గే ర్యాలీ తరువాత మైదానంలో 'శుద్ధి'.. మండిపడ్డ కాంగ్రెస్ ప్రెసిడెంట్

ఇంటర్నెట్ డెస్క్:

ఉత్తరాఖండ్ రామ్‌లీలా గ్రౌండ్‌లో తన ర్యాలీ తరువాత శుద్ధి కార్యక్రమం నిర్వహించడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే మండిపడ్డారు. భారత్‌లో దళితులకు స్థానం లేదని ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మేమెప్పటి నుంచో ఇదే విషయాన్ని చెబుతున్నాము. మతం పేరిట వారు ప్రజల మధ్య విభజనలు సృష్టిస్తున్నారు. ఈ దేశంలో దళితులకు స్థానం లేదు. అక్కడ శుద్ధి పేరిట హోమం నిర్వహించాల్సిన అవసరం ఏముంది?' అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రామ్‌లీలా మైదాన్ ప్రజాసమావేశాల కోసం ఉద్దేశించిన వేదిక. అన్ని పార్టీలు అక్కడ సమావేశాలు నిర్వహిస్తాయి. అసలు వాళ్లు చేసింది హిందూ మత వ్యతిరేకం. రెండోది ఏంటంటే వాళ్లు వివిధ వర్గాల మధ్య వివాదాలు సృష్టించి దేశంలో చీలికలు తెస్తున్నారు' అని అన్నారు. పార్లమెంటులో కూడా కాంగ్రెస్ చీఫ్ ఖర్గే ఈ అంశాన్ని లేవనెత్తారు. తాను రామ్‌లీలా మైదానంలో ఏ పార్టీనీ విమర్శించకపోయినా బీజేపీ వాళ్లు ర్యాలీ తరువాత శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించారని ఆరోపించారు. ఈ ఘటనపై రాజ్యసభలో బీజేపీ ఎంపీ జేపీ నడ్డా మాట్లాడుతు ఈ కార్యక్రమం దురదృష్టకరమని అన్నారు. ఆ కార్యక్రమంలో తమ పార్టీ వారెవరూ పాల్గొనలేదని కూడా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. శనివారం రాష్ట్రంలోని హల్ద్వానీ మైదానంలో విజయ్ శంఖనాద్ పేరిట నిర్వహించిన ర్యాలీలో ఖర్గే పాల్గొని ప్రసంగించారు. ఆ తరువాత రెండు రోజులకు ఆగస్టు 10న శ్రీరామ సేన అనే సంస్థ అక్కడ శుద్ధీకరణ హోమం నిర్వహించిందని జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇది భారీ వివాదానికి దారి తీసింది.

## యూనిటీ మాల్ ఒప్పందంపై విచారణ జరగాలి: ఎంపీ రఘునందన్ రావు..

ఢిల్లీ: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణలో ప్రజల సొమ్ము దోచుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్ల అవినీతిని మించి కాంగ్రెస్ దోచుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ రెండు పార్టీలు ఒకే నాణేనికి ఇరువైపులా ఉన్నటువంటివని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనిటీ మాల్ పేరుతో జరిగిన ఒప్పందంపై సమగ్ర విచారణ జరపాలని ఎంపీ డిమాండ్ చేశారు. కేంద్రం ఇచ్చిన రూ.202 కోట్లతో యూనిటీ మాల్ నిర్మించాలని నిర్ణయించారని ఎంపీ రఘునందర్ రావు అన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆరు ఎకరాలకు పైగా భూమి ఇచ్చిందన్నారు. అయితే, ఈ ఒప్పందంలో అవినీతి జరిగిందన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై విచారణ జరగాలని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. కేటీఆర్ తప్పు చేస్తే విచారణ జరిగినప్పుడు, కాంగ్రెస్ తప్పు చేస్తే విచారణ ఎందుకు ఉండకూడదని ప్రశ్నించారు. 2018లో బీఆర్ఎస్ హయాంలో 10 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థకు కేటాయించారని, దానిపైనా విచారణ జరగాలన్నారు. ఈ రెండు భూకేటాయింపు ఒప్పందాలపై సమదృష్టితో దర్యాప్తు జరపాలని రఘునందన్ డిమాండ్ చేశారు. యూనిటీ మాల్, గత బీఆర్ఎస్ భూకేటాయింపులపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ కోరుతూ కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎంపీ చెప్పుకొచ్చారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టుపై డీపీఆర్ నుంచి చివరి చెల్లింపు వరకు సీబీఐ విచారణ జరపాలన్నారు. కేవలం మూడు బ్యారేజీలపై కాకుండా మొత్తం ప్రాజెక్టుపై దర్యాప్తు చేయాలన్నారు. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలని ఎంపీ సూచించారు. దానిపై కేంద్ర హోంమంత్రిని కలిసి దర్యాప్తు జరిగేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. మరోవైపు, రింగ్ రోడ్డు, ఫార్ములా-ఈ రేస్, కాళేశ్వరం అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని ఎంపీ మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నాయని రఘునందన్ రావు విమర్శించారు. వీళ్లిద్దరూ అవినీతిలో అన్నదమ్ములంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రావాలని ప్రజలకు బీజేపీ విజ్ఞప్తి చేస్తోందన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్లకు చేరిందని, ప్రజల ఆస్తులను విక్రయించే హక్కు ప్రభుత్వాలకు లేదని ఎంపీ తేల్చి చెప్పారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వాలు కస్టోడియన్లుగా ఉండాలని, అంతేకానీ యజమానులుగా వ్యవహరించొద్దని ఆయన పేర్కొన్నారు.

## అభివృద్ధి కోసమే సీఎంకు మద్దతిచ్చా.. పోచారం మరోసారి హాట్ కామెంట్స్

కామారెడ్డి,

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. అభివృద్ధి నిధులకు సంబంధించి తనకు న్యాయం జరగలేదంటూ కామెంట్స్ చేశారు. దానికి కొనసాగింపుగా ఈరోజు(గురువారం) కూడా వర్ని మండలం జాకోరా గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే... మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఇటీవల తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి రాజకీయం దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. తనకు స్వార్థం ఉందంటూ బుద్ధిహీనులు ప్రచారం చేస్తున్నారని, స్వార్థం ఉందని నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. 'నా మాటల వెనుక రాజకీయం, రహస్యం లేదు. నేను డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తిని కాదు. నాకు ఎలాంటి స్వార్థం లేదు. ప్రజల కోసమే నా జీవితం' అని స్పష్టం చేశారు. అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రికి మద్దతు ఇచ్చానని ఎమ్మెల్యే అన్నారు. అన్నం పెట్టిన వాళ్లను మరిచిపోతే పుట్టగతులుండవన్నారు. కేసీఆర్ చేశారు కాబట్టే.. చేశారని చెప్పానని.. రేవంత్ రెడ్డి ఇచ్చినవి కూడా చెబుతానని తెలిపారు. ఉన్నది ఉన్నట్లు చెప్పడం తన నైజమని చెప్పుకొచ్చారు. పోరాటం చేస్తా తప్ప, తల వంచే రాజకీయం చేయనని స్పష్టం చేశారు. ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏమైనా చేస్తానన్నారు. ఎమ్మెల్యేకు ప్రభుత్వ సహకారం కావాలని.. ప్రభుత్వ సహకారం లేకుంటే ఏమి చేయలేమని పోచారం శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.

## ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలు: సీఈవో సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ఈసీఐ పేరుతో ఓటర్లకు మోసపూరిత సందేశాలను సైబర్ మోసగాళ్లు పంపిస్తున్నారని తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ఓటర్ వివరాలు సరిపోలడం లేదంటూ ఫేక్ మెసేజ్‌లు వస్తున్నాయని.. వీటిపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దరఖాస్తు తిరస్కరణ పేరుతో రూ.5లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. వాట్సాప్ లింక్ ద్వారా దరఖాస్తు నింపాలని కోరుతున్నారని తెలిపారు. బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్, జ఺఺, ాూవీ ా×చీలను సైబర్ నేరగాళ్లు అడుగుతున్నారని సీఈవో తెలిపారు. ఇలాంటి మెసేజ్‌లు జుజ×, తెలంగాణ జజుూ కార్యాలయం నుంచి రావని స్పష్టం చేశారు. ఫేక్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దని సూచించారు. మోసపూరిత సందేశాలు వస్తే సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సీఈవో సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

## జగన్ హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు ఎందుకు ప్రశ్నించలేదు: యెన్నెం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అదనపు నీటిని ఏపీ తరలిస్తుంటే బీఆర్ఎస్ నేతలు అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని తెలంగాణ ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి ( ప్రశ్నించారు. స్వలాభం కోసం, ఎంపీ సీట్ల కోసం తెలంగాణ నీటిని, ప్రజలను ఏపీకి కేసీఆర్ తాకట్టు పెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాశ్వతంగా తెలంగాణకు కేసీఆర్ నష్టం చేశారని ఆగ్రహించారు. ఈరోజు (గురువారం) సీఎల్పీ మీడియా పాయింట్‌లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఢిల్లీలో గద్దె ఎక్కడానికి చేసిన ప్రయత్నాలు అన్ని ఇన్ని కావని ప్రస్తావించారు. కేసీఆర్ రాయలసీమను రతనాల సీమ చేస్తాననే విషయాన్ని బీఆర్ఎస్ నేత జగదీశ్వర్ రెడ్డి మర్చిపోయినట్లుగా ఉన్నారని విమర్శించారు.

వారు రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారు..

జగదీశ్వర్ రెడ్డి రాజకీయాల కోసం రైతులను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు. బీఆర్ఎస్ నేతలు ఎన్ని కుట్రలు చేసిన, ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్వర్ రెడ్డి రోజుకో కొత్త డ్రామాకు తెరదీస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో ఏపీకి అదనంగా తరలించుకొని పోయిన నీటి గురించి వైసీపీ నేతలే ప్రెస్‌మీట్లు పెట్టి మరి చెబుతున్నారని అన్నారు. గతంలో జగన్ రెడ్డి సీఎం హోదాలో అసెంబ్లీ వేదికగా శ్రీశైలం నుంచి తీసుకెళ్తున్న నీటిని ప్రస్తవించలేదా..? అని నిలదీశారు. కేసీఆర్ సహకారంతో ప్రాజెక్టులను పెంచుతున్నట్లు జగన్ అసెంబ్లీలో చెప్పారని అన్నారు.

కేసీఆర్ అసెంబ్లీకి రావాలి..

జగన్ అసెంబ్లీలో మాట్లాడినప్పుడు జగదీశ్ రెడ్డి ఎక్కడ ఉన్నారు? అని శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్‌నినో ఎఫెక్ట్ ఉన్నా దేవుడి దయ వల్ల వర్షాలు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. మళ్లీ బీఆర్ఎస్ నేతలు కొత్త డ్రామాలకు తెరలేపారని విమర్శించారు. కృష్ణాలో 500 టీఎంసీల నీటి కోసం కాంగ్రెస్ కొట్లాడుతోందని అన్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు బేసిన్‌లు లేవు, బేషజాలు లేవని చెప్పింది నిజం కాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు చేసే విమర్శలకు తాము అసెంబ్లీలో చర్చిస్తామని.. కేసీఆర్ సభకు రావాలని యెన్నెం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు.

అర్జున్ సమాచారం

# మధ్యాహ్న భోజన పథకాన్ని కార్మికులతోనే కొనసాగించాలి.





**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా:**

మంచిర్యాల జిల్లా, ఆగస్టు 13: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించకుండా, గతంలో మాదిరిగానే మధ్యాహ్న భోజన కార్మికులతోనే కొనసాగించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని కోరారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం ఆధ్వర్యంలో గురువారం నస్పూర్, జైపూర్, భీమారం మండలాల్లోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గత 15 నుంచి 20 ఏళ్లుగా మధ్యాహ్న భోజన కార్మికులు నాణ్యమైన భోజనం వండి అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీని అమలు చేయకుండా భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే నిర్ణయం తీసుకోవడం కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. ఏళ్ల తరబడి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న కార్మికుల ఉపాధిని దెబ్బతీసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికులకు కూడా సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మదనమ్మ, సరిత మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.10 వేల వేతనం చెల్లించాల్సిన ప్రభుత్వం, ప్రస్తుతం భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేందుకు ప్రయత్నించడం సరికాదన్నారు. ఈ నిర్ణయం అమలైతే వేలాది కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందే విషయంలో కూడా సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రి, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను కార్మికులతోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించే హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గోమాస ప్రకాష్, రజక సంఘం జిల్లా కార్యదర్శి పాయిరాల రాములు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు సవిత, కార్మికులు లక్ష్మి, సుశీల, శంకరమ్మ, పాల్గొన్నారు.

# శ్రావణ మాసం ప్రారంభం

## శుభ కార్యాక్రమాలకు అనువైన మాసం

## అనేక పూజాది వ్రతాలకు పవిత్ర మాసం

**యాదగిరిగుట్ట,**

హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసం విశిష్టమైనదిగా భావిస్తారు. చాంద్రమానం ప్రకారం.. తెలుగు మాసాల్లో ఐదో మాసం శ్రావణ మాసం. పౌర్ణమి తిథి రోజు చంద్రుడు శ్రవణ నక్షత్రంలో ఉంటాడు కాబట్టి ఈ మాసానికి శ్రావణ మాసం అని పేరు వచ్చింది. అలాగే.. స్థితికారుడైన శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం కూడా శ్రావణ నక్షత్రం కాబట్టి శ్రావణ మాసం అని కూడా వచ్చిందని చెబుతారు. ఈ మాసంలో చేసే పూజలు ఎంతో విశిష్టమైనవిగా హిందు ఆచారాన్ని పాటించే వారి నమ్మకం. దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ



మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘసుమంగళీ ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పురాణోక్తి.. తిథులతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణ మాసం మాత్రమే. అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు. ఈ శ్రావణ మాసంలో శివ కేశవులను నిష్టతో, అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈమాసంలో ప్రతి రోజూ విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని నమ్మకం. వివాహాది శుభకార్యాలకు, మంగళ గౌరీ నోములకు, వరలక్ష్మి వ్రతానికి, అన్నాచెల్లెళ్ల బంధాన్ని ముడివేసే రాఖీ పౌర్ణమి వంటి పండుగలకు శ్రావణ మాసం పెట్టింది పేరు. తెలుగు పంచాంగం ప్రకారం ఐదో మాసమైన శ్రావణ మాసంలో పండుగలు, వ్రతాలతో పాటు శుభకార్యాలు కూడా ఎక్కువగానే జరుగుతాయి. అందుకే శ్రావణ మాసాన్ని శుభాల మాసమని అంటారు. శుభాల మాసమైన శ్రావణ మాసంలో పౌర్ణమి నాటి చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణ మాసమని పేరు వచ్చింది. హిందూ



సంప్రదాయం ప్రకారం శ్రావణ మాసంలో ఏ పని చేసినా శుభకరమని భావిస్తారు. శ్రావణంలో రానున్న పుణ్య తిథులు – పండుగలు ఇలావున్నాయి. ఆగస్టు 13, గురువారం నుంచి శ్రావణ మాసం ప్రారంభం అవుతుంది. ఆగస్టు 13, గురువారం శ్రావణ శుద్ధ పాద్యమి: శ్రావణ మాసం ప్రారంభం

గస్టు 14, శుక్రవారం శ్రావణ శుద్ధ విదియ చంద్రోదయం, శ్రావణ మాసం మొదటి శుక్రవారం, ఆండాళ్ తిరు నక్షత్రం, ఆండాళ్ తిరుపురంగా భావిస్తారు. ఆగస్టు 15, శనివారం శ్రావణ శుద్ధ తదియ. శ్రీనివాసుడికి ఇష్టమైన రోజు. ఆగస్టు 16, ఆదివారం, శ్రావణ శుద్ధ చవితి: నాగ చతుర్థి, కశ్యప మహర్షి జయంతి కూడా. ఆగస్టు 17, సోమవారం, శ్రావణ శుద్ధ పంచమి: నాగ పంచమి, గరుడ పంచమి, సింహ సంక్రమణం, శృంగేరి శ్రీ విధుశేఖర భారతీతీర్థ స్వామి వారి జన్మదినం, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయి. ఆగస్టు 18, మంగళవారం శ్రావణ శుద్ధ షష్టి: కల్కి జయంతి. ఆగస్టు 21, శుక్రవారం శ్రావణ శుద్ధ నవమి: శ్రీ వరలక్ష్మి వ్రతం, శ్రీ తరిగొండ వెంగమాంబ వర్ధంతి, తిరుచానూరు శ్రీ పద్మావతి తాయారు అమ్మవారి సన్నిధిలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహిస్తారు. ఆగస్టు 22, శనివారం శ్రావణ శుద్ధ దశమి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ జరుగనుంది. ఆగస్టు 23, ఆదివారం శ్రావణ శుద్ధ ఏకాదశి: సర్వ ఏకాదశి, శ్రావణ పుత్రదా ఏకాదశి అని కూడా అంటారు. ఆగస్టు 25, మంగళవారం శ్రావణ శుద్ధ త్రయోదశి: తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు సమాప్తి, పక్ష ప్రదోషం, భౌమ ప్రదోషం. ఆగస్టు 26, బుధవారం శ్రావణ శుద్ధ చతుర్దశి: ఓనం పండుగ, రుగ్వేదీనాం ఉపాకర్మ, నారాయణ వనం శ్రీ వీరభద్ర స్వామివారి బ్రహ్మోత్సవాలు సమాప్తి కానున్నాయి. ఆగస్టు 28, శుక్రవారం శ్రావణ శుద్ధ పౌర్ణమి: రాఖీపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, వైఖానస మహాముని జయంతి, హయగ్రీవ జయంతి, శ్రావణాల పౌర్ణమి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి తిరు నక్షత్రం, మృకండ మహర్షి జయంతి కూడా. ఆగస్టు 29, శనివారం శ్రావణ బహుళ పాడ్యమి: గాయత్రీ జపాలకు మంచిది. ఆగస్టు 30, ఆదివారం శ్రావణ బహుళ విదియ: శ్రీ రాఘవేంద్ర స్వామి ఆరాధన దినోత్సవం. ఆగస్టు 31, సోమవారం శ్రావణ బహుళ తదియ/ చవితి: పుబ్బ కార్తె ప్రారంభం, సంకష్టహర చవితి కూడా. సెప్టెంబర్ 2, బుధవారం శ్రావణ బహుళ పంచమి/షష్టి: బలరామ జయంతి, తాళ్లపాక శ్రీ సిద్దేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు ప్రారంభం. సెప్టెంబర్ 4, శుక్రవారం శ్రావణ బహుళ అష్టమి: గోకులాష్టమి, శ్రీ కృష్ణాష్టమి, జన్మాష్టమి, తిరుమల శ్రీవారి ఆస్థానం, గోశాలలో గోపూజ, తాళ్లపాక శ్రీ సిద్దేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు సమాప్తం. సెప్టెంబర్ 5, శనివారం శ్రావణ బహుళ నవమి: గురుపూజోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవం. సెప్టెంబర్ 7, సోమవారం శ్రావణ బహుళ ఏకాదశి: సర్వ ఏకాదశి. సెప్టెంబర్ 8, మంగళవారం శ్రావణ బహుళ ద్వాదశి/ త్రయోదశి: పక్ష ప్రదోషం, భౌమ ప్రదోషం. సెప్టెంబర్ 9, బుధవారం శ్రావణ బహుళ చతుర్దశి: మాసశివరాత్రి. సెప్టెంబర్ 11, శుక్రవారం శ్రావణ బహుళ అమావాస్య: పోలాల అమావాస్య ఈ రోజుతో శ్రావణ మాసం సమాప్తమవు తుంది. శ్రావణ మాసంలో రానున్న పండుగలను శాస్త్రంలో సూచించిన విధంగా, పురాణాల ప్రకారం జరుపుకుంటే మంచిది.

# కన్నెపల్లి మండలంలో రూ.2.25 కోట్లతో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనానికి స్థల పరిశీలించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి



**అర్జున సమాచారం బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 13**

కన్నెపల్లి మండల కేంద్రంలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన తహసీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయ భవనానికి అవసరమైన స్థలాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ రామచందర్ , మాజీ ఎంపీపీ సృజన నర్సింగరావు ఏసిపి కిరణ్ కుమార్ ,సంబంధిత అధికారులతో కలిసి ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనువైన స్థలం, అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించేందుకు సౌకర్యవంతమైన, ఆధునిక వసతులతో కూడిన తహసీల్దార్ కార్యాలయ భవనం నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే తెలిపారు. భవన నిర్మాణానికి సంబంధించిన పనులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలని విడనాడాలి

**అర్జున్ సమాచారం ఆగస్టు 13 నేన్నెల్/బెల్లంపల్లి**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నేన్నెల్ మండలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను విడనడాలని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ, అఖిల భారత రైతు కూలీ సంఘం, ఏఐకేఎంఎస్,డిమాండ్ చేస్తున్నాయి, ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి మాట్లాడుతూ పాలకులు అమలు చేసే సంక్షేమ పథకాలకు కార్మిక రైతు సమస్యలకు పొంతన లేకుండా పోతుందాన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ఇప్పటికే భారత దేశంలో ఉన్న వ్యవసాయ భూములను బహుళ జాతి కంపెనీలకు దార దత్తం చేస్తున్నాడని, అంబానీలకు ఊడిగం చేస్తుందన్నాడు. దేశంలో ఇప్పటికే వ్యవసాయంపై ఆధారపడి 70% ప్రజలు జీవిస్తుందన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పట్టుకొచ్చి రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, డిమాండ్ చేశారు. కేంద్రం బాధ్యతగా వ్యవహరించాలని రైతు గిట్టుబాటు ధర మద్దతు చట్టం తేవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలన్నీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విదంగా పూర్తిగా స్థాయి లో అమలు చేయాలని పోడు భూములకు పట్టాలియాలని, రైతుబంధు పూర్తిగా అమలు చేయాలని, వ్యవసాయ రుణాలన్నీ పూర్తిగా మాపి చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, నిత్యావసర అధిక ధరలను నియంత్రించాలని, డిమాండ్ చేశారు.

# అసెంబ్లీ సమావేశాలకు వైసిపి దూరం

## మండలి సమావేశాలకు మాత్రం వస్తాం

## పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జగన్ సమావేశం

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్న బొత్స

**అమరావతి,**

అసెంబ్లీ సమావేశాలకు ఈసారి కూడా హాజరుకాకూడదని వైసీపీ నిర్ణయం తీసుకుంది. అయితే శాసనమండలి సమావేశాలకు మాత్రం హాజరు కావాలని నిర్ణయించింది. వైసీపీ శాసనసభాపక్ష సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీలో వైసీపీకి తగిన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై ఆ పార్టీ మొదటి నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరోసారి స్పందించారు. అసెంబ్లీలో ప్రస్తుతం రెండు పక్షాలే ఉన్నాయని, మూడో పక్షం లేదని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై చట్టసభలో గళం విప్పాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చట్టసభ్యులకు సూచించారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ బుధవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో శాసనసభా పక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. ప్రజా సమస్యలపై పోరాటానికి సభ్యులు సిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం సమావేశ వివరాలను వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మీడియాకు తెలియజేశారు.. డీఎస్సీ నియామకాల్లో స్పోర్ట్స్ కోటా పేరుతో మెరిట్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని బొత్స సత్యనారాయణ అన్నారు. డీఎస్సీ అక్రమాలపై ఆధారాలున్నా చంద్రబాబు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు ఈ అంశంపై పోరాటం కొనసాగుతుందని, ప్రభుత్వాన్ని చట్టసభలో నిలదీస్తామని తెలిపారు. నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోందని బొత్స ప్రశ్నించారు. అభివృద్ధి అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలకే పరిమితమైందని విమర్శలు చేసింది. ప్రజల సమస్యలు, ఉద్యోగుల ఇబ్బందులపై కూడా సమావేశాల్లో ప్రస్తావిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగ సంఘాలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నాయని, వారి సమస్యలపై కూడా పార్టీ తరఫున మాట్లాడతామని తెలిపారు. అసెంబ్లీలో ఉన్నవి రెండే పక్షాలు.. మూడోది లేదు కదా. అలాంటిది 40 శాతం ఓట్లు సాధించిన వైఎస్సార్‌సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వడం లేదని చంద్రబాబు ప్రభుత్వాన్ని బొత్స ప్రశ్నించారు. ప్రజా తీర్పును గౌరవించకుండా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని, అలాగని చట్టంలో ఉంటే డిస్క్వాలిఫై చేయాలని బొత్స కోరారు. రాజ్యాంగబద్ధంగానే పోరాడుతున్నాం. ఎక్కడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం లేదు. అయినా ప్రభుత్వాన్ని ఫేక్ పోలీసులతో నడిపిస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రానికి సీఎం కావడం మన ఖర్మ. అందరి తరఫున అడుగుతాం. అన్ని ఆధారాలు చూపిస్తాం. అన్ని విషయాలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని బొత్స తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోవడంపై నిరసనగా వైఎస్సార్‌సీపీ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా అదే నిర్ణయించింది. అయితే శాసన మండలి సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై పోరాడాలని నిర్ణయించింది. ఇక మండలిలో పార్టీ తరఫున డిప్యూటీ చైర్మన్‌గా తూమాటి మాధవరావును ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుందని తెలుస్తోంది.

# కొండపై ఎండిపోతున్న జలాశయాలు

## వరుణయాగం నిర్వహించడంలో టిటిడి విఫలం

## మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు

**తిరుపతి**

టీటీడీ పాలనపై మాజీ టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండున్నరేళ్లుగా టీటీడీకి చంద్రగ్రహణం పట్టింది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నా, కొండపై జలాశయాలు ఎండిపోతున్నా.. వర్షాల కోసం వరుణయాగం నిర్వహించాలన్న ఆలోచన కూడా టీటీడీకి లేకపోవడం బాధాకరమంటూ మండిపడ్డారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో టీటీడీ ఆధ్వర్యంలో అనేక వైదిక కార్యక్రమాలు, యాగాలు నిర్వహించామని గుర్తు చేశారు. దేశం, రాష్ట్రం, ప్రజలు సుభిక్షంగా ఉండాలని శతాబ్దాలుగా టీటీడీ యాగాలు నిర్వహిస్తూ వస్తోందని చెప్పారు. అయితే ప్రస్తుత పాలకులు టీటీడీ వైదిక కార్యక్రమాలకు తిలోదకాలు ఇస్తున్నారని ఆరోపించారు. శ్రీవారి ఆలయ ప్రతినిధులే మంటగలుపుతున్నారు. వేద సంస్కృతిని భ్రష్టు పట్టిస్తున్నారు. ధార్మిక కార్యక్రమాలను పక్కనపెట్టి దహన కార్యక్రమాల్లో మునిగిపోయారు అంటూ మండిపడ్డారు. వేద పరిరక్షణ కోసం నిధులు ఉన్నప్పటికీ అవసరమైన కార్యక్రమాలు నిర్వహించడం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, తిరుమల కొండపై ఉన్న జలాశయాలు సైతం ఎండిపోతున్నాయని భూమన అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీటీడీ వరుణయాగం నిర్వహించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. చిన్న దేవాలయాల పాలక మండళ్లు సైతం వరుణయాగాలు నిర్వహిస్తున్నాయని, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన టీటీడీ మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వీఐపీ సేవల్లో కాకుండా ప్రజల శ్రేయస్సుపై దృష్టి పెట్టాలి. వెంటనే మేల్కొని వరుణయాగం నిర్వహించాలని డిమాండ్ చేశారు. టీటీడీ పాలకులు వేద, వైదిక సంప్రదాయాలను పరిరక్షించడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇది కేవలం విమర్శ కాదు.. బుద్ధి తెచ్చుకుని వైదిక కార్యక్రమాలను, వేద సంప్రదాయాలను పరిరక్షించాలని సూచించారు.

# మాషా అల్లా స్కాం బాధితులకు అండ

అమరావతి మీకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మాషా అల్లా స్కాం బాధితులకు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు మాషా అల్లా బాధితులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. ఈ గ్రీవెన్స్‌లో దాదాపు 200 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత్ మాట్లాడుతూ.. ఈ స్కాంపై తక్షణమే విచారణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీంతో డీసీపీ క్రైమ్స్ తిరుమలేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశామని చెప్పారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ బాధితుల సమస్యపై విజయవాడ పోలీస్ కమిషనర్‌తో ఆమె మాట్లాడారు. ఆర్థిక మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఇస్తామనే మోసపూరిత హామీలను నమ్మవద్దని ప్రజలను హెచ్చరించారు. పేదల కష్టార్జితాన్ని లక్ష్యంగా చేసుకుని ఆర్థిక మోసాలకు పాల్పడుతున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. నాయుడుపేట నుంచి టీడీపీ గ్రీవెన్స్‌కు వచ్చిన తండ్రి?ఏడేళ్ల కుమార్తెకు హోం మంత్రి అనిత సాయం చేశారు. తండ్రికి ఉపాధి, కుమార్తెకు వైద్య సహాయం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే టీడీపీ గ్రీవెన్స్ ప్రధాన లక్ష్యమని హోం మంత్రి అనిత వెల్లడించారు. తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో టీడీపీ కార్యాలయానికి వచ్చినట్లు ఈ సందర్భంగా ఆ కుటుంబం వెల్లడించింది.

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# సంపాదకీయం...

## అనిశ్చితిలో మూడు కీలక బిల్లులు

జులై 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మరో మూడు రోజుల్లో ముగియనున్నాయి. అయినప్పటికీ విపక్షాల నిరసనలతో వాయిదాలు కొనసాగుతున్నాయి తప్ప కీలక బిల్లులపై చర్చ జరగడం లేదు. పేపర్ లీకేజీ వ్యతిరేక సవరణ బిల్లు మాత్రమే ఇప్పటివరకు ఉభయ సభల ఆమోదం పొందింది. మరో మూడు బిల్లులు ఎలాంటి చర్చలేకుండా ఆమోదం పొందగా, మరో రెండు బిల్లులు విపక్షాల నిరసనల మధ్య మూజువాణి ఓటుతో ఆమోదం పొందాయి. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన (డీలిమిటేషన్), విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) సవరణ బిల్లుల భవితవ్యం ఇంకా అనిశ్చితిలో కొనసాగుతోంది. సోమవారం కూడా ఈ బిల్లులు చర్చకు రాకపోవడం గమనార్హం. మహిళా రిజర్వేషన్, నియోజక వర్గాల పునర్విభజన బిల్లులు ఆమోదం పొందేలా విపక్షాలు సహకరించాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు రెండు సార్లు విపక్ష నేత రాహుల్ గాంధీని కలిశారు. అయితే ఈ ప్రతిపాదిత చట్టాలపై అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన పట్టుబట్టినట్టు ఆయా వర్గాలు తెలిపాయి. లోక్‌సభలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని, 2029 నుంచి ఇది అమలులోకి రావాలని ప్రతిపాదించారు. అలాగే లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను పెంచాలని ప్రతిపాదించారు. ప్రతిపక్ష పార్టీలతో ప్రభుత్వం చర్చించిన తరువాత కొన్ని విపక్షాలు, మహిళా బిల్లు రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల ఆమోదం విషయంలో తమ కఠిన వైఖరి కొంత సడలించినట్టు సంకేతాలు కనిపించాయి. అయితే కాంగ్రెస్, దాని మిత్ర పక్షాల్లో ఎక్కువ పార్టీలు ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఎఫ్‌సిఆర్ఎ) సవరణ బిల్లును కూడా కాంగ్రెస్‌తో సహా మిగతా విపక్షాలు ఆమోదించడం లేదు. మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించడానికి, నియోజకవర్గాలను పునర్విభజించడానికి ప్రతిపాదించిన బిల్లును గత ఏప్రిల్‌లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టినప్పటికీ, రాజ్యాంగ సవరణ ఆమోదానికి అవసరమైన రెండు మూడు వంతుల మెజారిటీ లభించకపోవడంతో ఓడిపోయింది. ఎఫ్‌సిఆర్ఎ సవరణ బిల్లు విషయంలో కాంగ్రెస్ వైఖరి కఠినంగా కనిపిస్తోంది. విదేశీ నిధులు పొందే సంస్థలపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడానికి, లైసెన్సు కోల్పోయిన స్వచ్ఛంద సంస్థల ఆస్తులను స్వాధీనం చేసుకుని, వాటిని నిర్వహించే అధికారాన్ని కలిగిన కొత్త 'అధికారిక నియామక వ్యవస్థ' ఏర్పాటు చేయడానికి బిల్లులో ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను కాంగ్రెస్‌తోపాటు విపక్షాలు, క్రైస్తవ సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. విదేశీ విరాళాలతో నిర్మించిన ఆస్తులపై ప్రభుత్వానికి విస్తృత అధికారాలు కల్పించడంవల్ల స్వచ్ఛంద, మతపరమైన సంస్థల స్వయం ప్రతిపత్తికి ముప్పు ఏర్పడవచ్చని ఆందోళన చెందుతున్నాయి. ఈ బిల్లు, మైనారిటీలు, స్వచ్ఛంద సంస్థలను లక్ష్యంగా చేసుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని, దీన్ని సభలో ప్రవేశ పెడితే తీవ్ర నిరసనలు, ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ అఖిల భారత ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఆదివారం కేరళలోని అలప్పుజలో ఒక కార్యక్రమంలో హెచ్చరించారు. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ 2023 శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో 146 మంది ఎంపిలను మోడీ ప్రభుత్వం సస్పెండ్ చేయించిందని గుర్తు చేస్తూ కనీస ప్రతిపక్షం మాత్రమే సభలో ఉన్న సమయంలో అనేక కీలక చట్టాలు ఆమోదించబడ్డాయని, అలాంటి చరిత్ర పునరావృతం కాకూడదని హెచ్చరించారు. డీలిమిటేషన్ బిల్లును డిఎంకె గతంలో వ్యతిరేకించింది. భవిష్యత్తులో కూడా దీన్ని వ్యతిరేకిస్తామని డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. శిరోమణి అకాలీదళ్ ఆరేళ్ల క్రితం మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించి చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే.

# రాజాపూర్ గ్రామానికి తీవ్ర అన్యాయం.. 122 ఇళ్లకు పీడీ ఇవ్వలేదంటూ ఆందోళన

### ఓసీపీ-2 క్వారీని ముట్టడించి బ్లాస్టింగ్ పనులు అడ్డుకున్న గ్రామస్తులు.. సమన్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వాలని డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ గ్రామస్తులు గురువారం ఆందోళనకు దిగారు. గ్రామానికి సమీపంలోని ఓసీపీ-2 క్వారీలో జరుగుతున్న బ్లాస్టింగ్ పనులను అడ్డుకుని క్వారీని ముట్టడించారు. తమ గ్రామంలోని నిర్వాసిత కుటుంబాల సమస్యలను పరిష్కరించకుండా బ్లాస్టింగ్ పనులు చేపట్టడం సరికాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజాపూర్ గ్రామానికి సంబంధించి పునరావాసం, పరిహారం విషయంలో అధికారులు సమన్యాయం చేయడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. మొత్తం 122 ఇళ్లకు ఇప్పటివరకు పీడీ ఇవ్వలేదని, దీంతో ఆయా కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఒకే విధమైన న్యాయం జరగాలని, ఆర్‌టిహెచ్, ఆర్‌పిహెచ్ పేర్లతో కుటుంబాలను వేర్వేరుగా చూడకుండా అందరికీ సమాన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తమ సమస్యలు పరిష్కరించకుండా క్వారీలో బ్లాస్టింగ్ పనులు కొనసాగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఓసీపీ-2 క్వారీ వద్దకు చేరుకున్నారు. బ్లాస్టింగ్ పనులను నిలిపివేయించి అక్కడే నిరసన చేపట్టారు. దీంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు భారీగా మోహరించి గ్రామస్తులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. తమ కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేయవద్దని కోరారు. 122 ఇళ్లకు పీడీ ఇవ్వకుండా బ్లాస్టింగ్ పనులు నిర్వహిస్తే తమ ఇళ్లు, ఆస్తులు, జీవనోపాధికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే వరకు తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.

### కలెక్టర్ హామీ ఇస్తేనే దీక్ష విరమిస్తాం

రాజాపూర్ గ్రామంలోని ఆర్‌టిహెచ్, ఆర్‌పిహెచ్ కుటుంబాలను వేర్వేరుగా పరిగణించకుండా అందరికీ సమన్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టమైన హామీ ఇవ్వాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కలెక్టర్ స్వయంగా హామీ ఇచ్చే వరకు తమ దీక్షను విరమించేది లేదని తేల్చిచెప్పారు. బ్లాస్టింగ్ పనులను నిలిపివేసి ముందుగా గ్రామస్తుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామస్తుల ఆందోళనతో ఓసీపీ-2 క్వారీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ శాంతియుతంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు.





అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

# ఆట



## కింగ్ కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్

ఛేజ్ మాస్టర్, రన్ మెషీన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన స్టార్ బ్యాటర్ అని అందరికీ తెలిసిన విషయమే. కానీ ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, పంజాబ్ కింగ్స్ స్టార్ క్రికెటర్ మార్కస్ స్టోయినీస్ తన బ్యాక్‌యార్డ్ క్రికెట్ (పరదాల మధ్య సరదాగా ఆడే క్రికెట్) జట్టు కోసం టీమిండియా దిగ్గజం విరాట్ కోహ్లీని ఓ బౌలర్‌గా సెలెక్ట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. విరాట్ కోహ్లీని ప్రపంచమంతా గొప్ప బ్యాటర్‌గా భావిస్తుంటే.. మార్కస్ స్టోయినీస్ మాత్రం అతడిని బౌలర్‌గా ఎంచుకోవడం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. స్టార్ స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్లో మార్కస్ స్టోయినీస్ ఈ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. బ్యాక్‌యార్డ్ క్రికెట్లో విరాట్ కోహ్లీ వేసే పార్ట్-టైమ్ బౌలింగ్ అత్యంత విచిత్రంగా, బ్యాటర్లకు అర్థం కాని విధంగా ఉంటుందని స్టోయినీస్ పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీ బౌలింగ్ స్టైల్ సాధారణంగా మిగతా బ్యాటర్లకు పెద్దగా పరిచయం ఉండదు కాబట్టి.. కోహ్లీ ఓ మిస్టరీ బౌలర్‌గా ప్రత్యర్థులను బోల్తా కొట్టించగలడని స్టోయినీస్ సరదాగా వివరించాడు. విరాట్ కోహ్లీ తన కెరీర్ ప్రారంభంలో భారత్ తరఫున, ఐపీఎల్ లో ఆర్సీబీ తరఫున అప్పుడప్పుడు బౌలింగ్ చేసేవాడు. విరాట్ కోహ్లీ అంతర్జాతీయంగా టీ20ల్లో 4 వికెట్లు, వన్డేల్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో మాత్రం విరాట్ కోహ్లీకి వికెట్ దక్కలేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరఫున విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 4 వికెట్లు తీశాడు. 2016లో గుజరాత్ లయన్స్ జట్టుపై 25 పరుగులిచ్చి 2 వికెట్లు తీయడం కోహ్లీ బెస్ట్ బౌలింగ్ గణాంకాలు కావడం గమనార్హం. చివరగా విరాట్ కోహ్లీ భారత్ తరఫున 2023 వన్డే ప్రపంచ కప్ లో నెదర్లాండ్స్ తో జరిగిన మ్యాచ్ లో బౌలింగ్ చేశాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో డచ్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ ను ఔట్ చేసి దాదాపు 9 ఏళ్ల తర్వాత వన్డేల్లో వికెట్ సాధించాడు. అంతేకాకుండా తన హోమ్ టీమ్ ఢిల్లీ తరఫున ఫస్ట్ క్లాస్ క్రికెట్లో 3 వికెట్లు, లిస్ట్-ఎ క్రికెట్లో 5 వికెట్లు పడగొట్టాడు. టెస్టులు, టీ20ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన విరాట్ కోహ్లీ.. ప్రస్తుతం వన్డేలు, ఐపీఎల్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. రాబోయే వెస్టిండీస్ తో స్వదేశంలో జరగబోయే వన్డే సిరీస్ లో విరాట్ కోహ్లీ తిరిగి భారత జట్టు తరఫున మైదానంలోకి దిగే అవకాశాలు ఉన్నాయి.




# వామప్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం..

### భారత్ 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు

శ్రీలంక పర్యటన భారత్ ఘనంగా ప్రారంభించింది. రెండు టెస్ట్‌ల సిరీస్‌కు సన్నాహకంగా శ్రీలంక ఎలెవన్‌తో జరిగిన మూడు రోజుల వామప్ మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) అద్వితీయమైన బ్యాటింగ్‌తో చిరస్మరణీయమైన విజయాన్ని అందుకుంది. 207 పరుగుల లక్ష్య ఛేదనలో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన భారత్ నిర్ణీత 45 ఓవర్లలో 4 వికెట్లకు 214 పరుగులు చేసి గెలుపొందింది. యశస్వి జైస్వాల్(46 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 61 రిటైర్డ్ హర్ట్) హాఫ్ సెంచరీతో రాణించగా.. శుభ్‌మన్ గిల్(54 బంతుల్లో 7 ఫోర్లతో 44), మహమ్మద్ సిరాజ్(15 బంతుల్లో ఫోర్, 4 సిక్సులతో 32 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. శ్రీలంక బౌలర్లలో కేశర నువాంత(2/57) రెండు వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, రమేష్ మెండీస్ తలో వికెట్ తీసారు. భారత్ విజయానికి ఆఖరి 6 బంతుల్లో 16 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో టెయిలెండర్ మహమ్మద్ సిరాజ్‌తో పాటు సరాన్ష్ జైన్ ఉండటంతో విజయం కష్టమేనని అంతా అనుకున్నారు. కానీ సిరాజ్ అనూహ్యంగా హ్యాట్రిక్ సిక్సులు బాది విజయాన్ని అందించాడు. శ్రీలంక ఎలెవన్ ప్రధాన బౌలర్ కేశర నువాంత్ వేసిన ఆఖరి ఓవర్‌లో వరుసగా మూడు బంతులను సిక్సులు బాది భారత్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఈ విజయం భారత్ ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ మూడు రోజుల వామప్ మ్యాచ్ ద్వారా భారత ఆటగాళ్లకు కావాల్సిన ప్రాక్టీస్ లభించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన శ్రీలంక ఎలెవన్ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లకు 363 పరుగులు చేసింది. నిషాన్ ఫెర్నాండో(65 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 66), రావిందు రసంతా(143 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 71), కెప్టెన్ సోనాల్ దినుషా(72 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 52) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(2/64), కుల్దీప్ యాదవ్(2/76), మానవ్ సుతార్(2/33) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, యువ బౌలర్ సరాన్ష్ జైన్ ఒక్క వికెట్ తీయలేకపోయారు. అనంతర భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌ను 90 ఓవర్లలో 6 వికెట్లకు 357 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. దేవదత్ పడిక్కల్(164 బంతుల్లో 18 ఫోర్లతో 142 నాటౌట్) అజేయ సెంచరీతో చెలరేగగా.. రవీంద్ర జడేజా(117 బంతుల్లో 7 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీతో రాణించాడు. మానవ్ సుతార్(90 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 41), సరాన్ష్ జైన్(22), గుర్నూర్ బ్రార్(17 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులతో 36 నాటౌట్) విలువైన పరుగులు చేశారు.శ్రీలంక ఎలెవన్ బౌలర్లలో రమేష్ మెండీస్, అసంక మనోజ్ రెండేసి వికెట్లు తీయగా.. విశ్వ ఫెర్నాండో, కేశర నువాంత తలో వికెట్ తీసారు. శ్రీలంక ఎలెవన్ రెండో ఇన్నింగ్స్‌లో 45 ఓవర్లలో 6 వికెట్లకు 200 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. నిషాన్ ఫెర్నాండో(73 బంతుల్లో 10 ఫోర్లతో 63), నిపున్ ధనంజయ(56 బంతుల్లో 5 ఫోర్లతో 46), అంజల బండార(48 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 35) టాప్ స్కోరర్లుగా నిలిచారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలను సద్వినియోగం. చేసుకోవాలి.

**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్: తెలంగాణ ఓపెన్ స్కూల్ విధానంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ చదవాలనుకునే విద్యార్థులు, చదువు మధ్యలో నిలిచిపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జైపూర్ మండల ఏపీఎం సి. సంతోష్ విజ్ఞప్తి చేశారు.



2026--27 విద్యా సంవత్సరానికి ఓపెన్ స్కూల్ ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 24 చివరి తేదీ అని పేర్కొన్నారు. పదో తరగతిలో తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, కన్నడ, మరాఠీ, తమిళం భాషా విషయాలతో పాటు గణితం, విజ్ఞానశాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం, సాంఘిక శాస్త్రం, ఆర్థికశాస్త్రం, గృహ విజ్ఞానం, భారతీయ సంస్కృతి--వారసత్వం వంటి విషయాలను ఎంచుకునే అవకాశం ఉందన్నారు. ఉత్తీర్ణత సాధించేందుకు మొత్తం ఐదు విషయాల్లో ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుందని, అందులో కనీసం ఒక భాషా విషయం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.ఇంటర్మీడియట్‌లో హిందీ, ఆంగ్ల భాషా విషయాలతో పాటు గణితం, భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం, ఆర్థికశాస్త్రం, వాణిజ్యశాస్త్రం, రాజనీతి శాస్త్రం, సమాజశాస్త్రం వంటి విషయాలను ఎంచుకోవచ్చని తెలిపారు. చిత్రలేఖనం, బాల్య సంరక్షణ--విద్య, వస్త్రాల రూపకల్పన, కంప్యూటర్ విజ్ఞానం, హోటల్ నిర్వహణ వంటి వృత్తి విద్యా విషయాలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పదో తరగతి ప్రవేశానికి నమోదు రుసుము రూ.100, పరిపాలనా రుసుము రూ.1,400గా ఉందని, అదనపు విషయానికి ఒక్కో దానికి రూ.200 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రవేశానికి నమోదు రుసుము రూ.300, పరిపాలనా రుసుము రూ.1,500గా ఉందని, అదనపు విషయానికి ఒక్కో సబ్జెక్ట్ 300 చెల్లించాల్సి ఉంటుంది రూ.300 చెల్లించాల్సి ఉంటుందని వివరించారు. చదువును కొనసాగించాలనుకునే వారు ఓపెన్ స్కూల్ ద్వారా లభిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆగస్టు 24లోగా దరఖాస్తు చేసుకోవాలని జైపూర్ మండల ఏపీఎం సి. హెచ్ .సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## జగిత్యాల జిల్లా లో ఏబీసీ దాడి



**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం ఆగస్టు 13::**

జగిత్యాల జిల్లా బీర్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు. రూ.30 వేల లంచం తీసుకుంటూ గిరిధావర్ రాహుల్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబాటు.. బాధితురాలి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. ఏసీబీ డీఎస్పీ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు.. రాహుల్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టిన ఏసీబీ అధికారులు..

## విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్

**అర్జున్ సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్కూల్ పిల్లలకు షూ పంపిణీ కార్యక్రమంలో భాగంగా టేకుమట్ల గ్రామపంచాయతీ లోని ప్రభుత్వ పాఠశాల షూ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు షూస్ ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిలపడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లడం చాలా అభినందనీయమైన ఆనందకర విషయం.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు విద్యాశాఖ మంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు

## అమెరికా పర్యటన ముగించుకుని మంథనికి వచ్చిన పుట్ట మధూకర్‌కు ఘన స్వాగతం

**కమాన్‌పూర్ నుంచి మంథని వరకు ర్యాలీ.. అడుగడుగునా అభిమానుల ఆత్మీయ స్వాగతం**

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకుని మంథని నియోజకవర్గానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కమాన్‌పూర్ ఎక్స్ రోడ్ వద్ద పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి పుట్ట మధూకర్‌కు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరారు.ర్యాలీ రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చేరుకోగా మండల నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మంథని పట్టణంలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాకు చేరుకున్న ర్యాలీ అక్కడి నుంచి రాజగృహ వరకు కొనసాగింది. మార్గమధ్యంలో అడుగడుగునా అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా స్వాగతం పలుకుతూ పుట్ట మధూకర్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.రాజగృహకు చేరుకున్న అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, శైలజ దంపతులను నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు .అమెరికా పర్యటన ముగించుకుని స్వస్థలానికి తిరిగి వచ్చిన తమ అభిమాన నాయకుడికి లభించిన ఘన స్వాగతంతో మంథని నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



### ఇందారం గ్రామ పంచాయతీ గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ ఫయాజ్

అర్జున్ సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 13



ఈరోజు ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయం లో అభివృద్ధి ప్రణాళిక 2026–2029 గురించి ప్రత్యేక గ్రామ సభ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో గ్రామ అభివృద్ధి కొరకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్, విద్యుత్ స్తంబాలు, త్రాగు నీరు పైపులైన్, పంచాయతీ భవనాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం,వ్యాయమ శాల,బంజరు దొడ్డి,పెద్ద చెరువు దగ్గర పార్క్ ల కోసం గ్రామ ప్రజలు తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ బషీర్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం. కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు పద్మ,లక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ నళిని, తిరుమలేశ్వరి,కళ్యాణి,హెల్పర్స్,. ఎస్ హెచ్ ఎ సిఎ కవిత,రాజ్యలక్ష్మి, జిపిఓ.శ్రీదేవి,లైన్ మెన్ కిషన్, జడ్.పి.హెచ్.ఎస్.ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు వెంకట్ యువనాయకులు చిప్పకుర్తి సతీష్ లు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

# నరకం చూసిన చోటే నయా దారులు.. రూ.5.43 కోట్లతో మద్దెలవాగు వంతెన ప్రారంభం

### గ్రామీణ ప్రజల సౌకర్యార్థం కొత్త ఆర్టీసీ బస్సు సేవలు ప్రారంభం.. ఆగస్టు 17న సుల్తానాబాద్‌లో భారీగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

కాల్వ శ్రీరాంపూర్ మండలం జఫర్‌ఖాన్‌పేట గ్రామంలో రూ.5.43 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మద్దెలవాగు ఎత్తిపోతల వంతెనను ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు గురువారం ప్రారంభించారు. అనంతరం గోదావరిఖని--జఫర్‌ఖాన్‌పేట--పెద్దపల్లి ఆర్టీసీ బస్సు సేవలను జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన పలు సీసీ రోడ్లను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ గతంలో గడపగడపకు తిరిగిన సమయంలో రోడ్లు లేక, పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం లక్షల రూపాయల నిధులతో పాఠశాల పునర్నిర్మాణం, ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు పూర్తి చేశామని తెలిపారు. రూ.5.43 కోట్లతో మద్దెలవాగు వంతెన నిర్మాణం పూర్తి చేయడంతో పాటు, అనుసంధాన రహదారుల కోసం అదనంగా రూ.కోటి ఖర్చు చేసి ప్రజల రవాణా కష్టాలను తీర్చామని పేర్కొన్నారు.

**నియోజకవర్గానికి రహదారుల మహర్దశ**

ముత్తారం, మంథని ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల చిరకాల వాంఛను నెరవేర్చేలా మంగపేట--కూనారం మలుపు నుంచి ముత్తారం వరకు రూ.32 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేయించామని విజయరమణారావు తెలిపారు. పెద్దపల్లి--గర్రెపల్లి ప్రధాన రహదారికి రూ.100 కోట్లు, సుల్తానాబాద్--పెద్దపూర్ రోడ్డుకు రూ.47 కోట్లు, కూనారం--పెద్దపల్లి రోడ్డుకు రూ.14 కోట్లు, జఫర్‌ఖాన్‌పేట రింగ్ రోడ్డుకు రూ.7 కోట్లు, శ్రీరాంపూర్ కేంద్రంలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు రూ.5.50 కోట్లు మంజూరయ్యాయని వివరించారు.






**ఆగస్టు 17న భారీగా శంకుస్థాపనలు**

ఈ అభివృద్ధి పనులకు ఆగస్టు 17న సుల్తానాబాద్ పర్యటనలో భాగంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు. శ్రీరాంపూర్ మండలంతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు, నాయకులు, మహిళలు ఉదయం 10 గంటలకు పెద్ద సంఖ్యలో సుల్తానాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**వర్షాలతో చెరువులు నిండడం శుభపరిణామం**

ఇటీవల కురుస్తున్న వర్షాలతో శ్రీరాంపూర్ మండలంలోని చెరువులు నిండుతున్నాయని, ఇది రైతులకు శుభపరిణామమని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పత్తి, వరి పంటలకు అనుకూలంగా ఉన్నాయని, ఈసారి ఎకరాకు 15 క్వింటాళ్లకు తగ్గకుండా పత్తి దిగుబడి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు త్వరలో పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి శ్రీకారం చుడతామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైతుల పంట పొలాలకు ఆశించిన స్థాయిలో సాగునీరు అందలేదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు గజ్జనవేణ సదయ్య, స్థానిక సర్పంచ్ యాదగిరి జ్యోషన్న శ్రీనివాస్, ఎండీ మునీర్, లంక సదయ్య, తుల మనోహర్‌రావు, దేవేందర్‌రావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందిస్తాం

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### నూతన పెన్షన్ల కోసం ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా, డయాలసిస్, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులు, తలసేమియా బాధితులకు నూతన పెన్షన్లు

### గీత, చేనేత కార్మికులకు 50 ఏళ్ల నుంచే పెన్షన్.. దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన

### ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల పెన్షన్ల పంపిణీ

### నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి విలేకరుల సమావేశం

**జగిత్యాల జిల్లా ప్రతినిధి::అర్జున్ సమాచారం ఆగస్టు 13:**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నూతన పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నూతన రేషన్ కార్డులు, నూతన పెన్షన్ల పంపిణీ పై గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం (కలెక్టరేట్) సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,ఎన్నో రోజులుగా నూతన పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. వితంతువులు, ఒంటరి మహిళలు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, తలసేమియా బాధితులు తదితర అర్హులైన వర్గాలకు నూతన పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ ఆగస్టు 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీల్లో బిల్ కలెక్టర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నూతన పెన్షన్ అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రస్తుతం జిల్లాలో 2,18,002 మంది లబ్ధిదారులకు ప్రతి నెల సుమారు రూ.47 కోట్ల మేర పెన్షన్లు ప్రభుత్వం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రస్తుతం అందుతున్న పెన్షన్లకు అదనంగా నూతన పెన్షన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అర్హులైన వారందరికీ సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.గీత కార్మికులు, చేనేత కార్మికులకు 50 సంవత్సరాల వయస్సు నుంచే పెన్షన్ పొందే అవకాశం కల్పిస్తున్నామని, దివ్యాంగులకు 51 శాతం వైకల్యం నిబంధన ప్రకారం పెన్షన్ అందిస్తామని మంత్రి తెలిపారు. నూతన పెన్షన్లతో ప్రభుత్వ ఖజానాపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.నూతన పెన్షన్లకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి సీతక్కకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో కొత్త పెన్షన్ల కోసం అనేక మంది ప్రజలు తమకు విజ్ఞప్తులు చేశారని, వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

**ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు**

తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

**ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య**

రాష్ట్రంలోని యువతకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే చోట నాణ్యమైన విద్యను అభ్యసించేలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేద విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించాలనే లక్ష్యంతో ఈ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులు

గురుకులాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.1,000 కోట్ల బిల్లులను ప్రభుత్వం క్లియర్ చేసిందని మంత్రి తెలిపారు. సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన బిల్లులను ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

**సాగునీటికి కొరత లేకుండా చర్యలు**

సాగునీటి అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల సమీక్ష నిర్వహించారని మంత్రి తెలిపారు. రైతులకు అవసరమైన మేరకు సాగునీరు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్రంలో సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో వెలుమ కార్పొరేషన్ చైర్పర్సన్ జువ్వాడ నరసింహారావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లాష్... ఫ్లాష్ .....



ఓసీపీ-2 విస్తరణ లో భాగంగా భూ సేకరణ కోసం రాజాపూర్ గ్రామానికి పీడీ విడుదల చేయగా అందులో అవక తవకలు ఉన్నాయని 122 ఇండ్లు మిస్ అయ్యాయని రాజాపూర్ గ్రామస్థులు క్వారీ లోకి వెళ్లి పనులు నిలిపివేశారు .

# మూడు రోజులుగా నిలిచిన తెలంగాణ రేషన్ కార్డ్ వెబ్‌సైట్..

**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

తెలంగాణ ఆహార భద్రతా విభాగానికి చెందిన అధికారిక రేషన్ కార్డ్ వెబ్‌సైట్ గత మూడు రోజులుగా సాంకేతిక సమస్యలతో పూర్తిగా నిలిచిపోవడంతో (డౌన్ కావడంతో) రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సర్వర్ డౌన్‌తో 'చేయూత' లబ్ధిదారుల ఇక్కట్లుతెలంగాణ ప్రభుత్వం నూతనంగా మంజూరు చేస్తున్న 'చేయూత' సామాజిక భద్రతా పింఛన్ల ప్రక్రియ కోసం అధికారులు రేషన్ కార్డ్ ప్రతిని తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. అయితే, గత 3 రోజులుగా తెలంగాణ ఆహార బద్రత వెబ్‌సైట్ పేజీ ఓపెన్ కాకపోవడం, రేషన్ కార్డ్ సెర్చ్



సేవలు అందుబాటులో లేకపోవడంతో కొత్త పింఛన్‌దారులు మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేఫ్‌ల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. సర్వర్ సామర్థ్యాన్ని పెంచి, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని, చేయూత పింఛన్లకు రేషన్ కార్డ్ ప్రింట్ సమర్పించడానికి మరికొంత సమయం పొడిగించాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## తండ్రి స్మారకార్థం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ:



**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

జైపూర్: విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి, ఉన్నత లక్ష్యాల సాధన దిశగా వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తండ్రి స్మారకార్థం 14వ జయంతి సందర్భంగా రామారావుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ నామాల సత్యవతి, తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు క్రమశిక్షణతో పట్టుదలగా కృషి చేయాలని సూచించారు. చదువుతో పాటు మంచి ఆలోచనలు, పట్టుదల, క్రమశిక్షణ అలవర్చుకోవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకుని ఇప్పటి నుంచే దాని సాధనకు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందించడంతో పాటు వారి భవిష్యత్తు లక్ష్యాలపై అవగాహన కల్పించిన కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

### కార్యకర్తలకు అన్యాయం జరిగితే పార్టీ అండగా ఉంటుంది

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13: కాల్వ శ్రీరాంపూర్ మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌కు బయలుదేరిన తనను పోలీసులు మార్గమధ్యంలోనే అడ్డుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని కాంగ్రెస్ నాయకులు బుధవారం రాత్రి ధ్వంసం చేసి, అదే పాత వంతెనకు కొత్త శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుడితో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారని దాసరి మనోహర్ రెడ్డి తెలిపారు.ఈ విషయాన్ని పరిశీలించేందుకు అక్కడికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. వాస్తవ పరిస్థితులను పూర్తిగా



తెలుసుకోకుండా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం సరికాదని పేర్కొన్నారు. బాధ్యత గల పోలీసులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు.బీఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరిగినా పార్టీ అండగా ఉంటుందని, ప్రతి కార్యకర్తకు తాను అండగా నిలుస్తానని దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తలపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంపత్ యాదవ్, గర్రెపల్లి మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బీఆర్ఎస్ నాయకులు బోయిని రాజమల్లు, దొమ్మడి శ్రీనివాస్, జూకంటి అనిల్, సలేంద్ర రాములు, చంద్ర మొగిలి, రాజమల్లు, ఓదెల మండల యువజన అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, నవీన్ యాదవ్, కుంభం రాజు, రఫీక్, పాల అంజన్న, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్‌గా నియామకం

### మంచిర్యాల జిల్లా జిల్లా ఇన్‌చార్జ్‌గా ముక్త సంతోష్ కుమార్

**అర్జున్ సమాచారం, చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి,ఆగస్టు 13**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండల ఇందారం గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ కి తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ఈ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.జిల్లాలోని వార్డు మెంబర్ల సమస్యలు, కార్యక్రమాలు మరియు సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేయడంతో పాటు, వార్డు మెంబర్ల గొంతుకను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని ముక్త సంతోష్ కుమార్‌ను ఫోరం అభినందించింది. అలాగే, ఆధునిక డిజిటల్ కమ్యూనికేషన్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ వార్డు మెంబర్ల కార్యక్రమాలు, ప్రజా సమస్యలు మరియు సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఆకాంక్షించింది.ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జ్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి ముక్త సంతోష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. వార్డు మెంబర్ల హక్కులు, సమస్యల పరిష్కారం మరియు ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

## వైద్య చికిత్స కోసం రూ.1.50 లక్షల ఎల్‌ఓసీ అందజేత

### అనారోగ్యంతో బాధపడుతున్న బియ్యని లక్ష్మికి మంత్రి శ్రీధర్ బాబు భరోసా

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**



మంథని నియోజకవర్గం మల్హార్ రావు మండలం పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బియ్యని లక్ష్మికి వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1.50 లక్షల విలువైన ఎల్‌ఓసీని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మికి ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. హైదరాబాద్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆస్పత్రి సహాయకులు లక్ష్మి కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీని అందజేశారు.చికిత్స సమయంలో ఆర్థికంగా అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బియ్యని లక్ష్మి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయం అందించేందుకు మంత్రి చేస్తున్న కృషిపై వారు హర్షం వ్యక్తం చేశారు.

## విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన పుట్ట మధుకు ఘన స్వాగతం

### టీబీజీకేఎస్ శ్రేణులు, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్వాగతం



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకు టీబీజీకేఎస్ శ్రేణులు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయన స్వదేశానికి చేరుకున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు పుట్ట మధును సాదరంగా స్వాగతించి, ఆయన పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరిగి రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ శ్రేణులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమనపల్లికి నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేయాలి

### విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో సర్పంచ్ తోకల మల్లేష్ వినతి

**చెన్నూరు, ఆగస్టు 13 (అర్జున్ సమాచారం):**

సోమనపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్పంచ్ తోకల మల్లేష్ చెన్నూరు సబ్‌డివిజన్ విద్యుత్ సమస్యల పరిష్కార వేదికలో విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.గ్రామంలో తక్కువ వోల్టేజీ సమస్య తీవ్రంగా ఉందని, దీంతో గృహ వినియోగదారులతో పాటు రైతులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. తక్కువ వోల్టేజీ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు తరచూ కాలిపోతుండడంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లుతోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.సోమనపల్లి గ్రామానికి ప్రత్యేకంగా నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ నిర్మాణానికి గ్రామంలో అనువైన స్థలం కూడా అందుబాటులో ఉందని, కావున సంబంధిత అధికారులు పరిశీలించి నూతన సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయాలని కోరారు.అదేవిధంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ లూజ్ లైన్లు, వేలాడుతున్న తీగలు ఉండటంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. వాటిని వెంటనే సరిచేసి విద్యుత్ సరఫరాను మెరుగుపరచాలని వినతిపత్రంలో కోరారు.ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిజి ఎన్ పి డి సి యల్ అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులను స్వీకరించారు



## కార్మిక హక్కులు, చట్టాలు హరిస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తాం

### ఏఐటీయూసీ జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరణలో కడారి సునీల్

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, జూలై 13: కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులు, చట్టాలను హరించే ప్రయత్నం చేస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేసి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ హెచ్చరించారు. పెద్దపల్లి మున్సిపల్, మండల కమిటీ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో ఆగస్టు 20న నిర్వహించనున్న ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభల కరపత్రాన్ని పెద్దపల్లి గోదాం ఆవరణలో ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కడారి సునీల్ మాట్లాడుతూ కార్మిక వర్గం, శ్రామిక లోకం తమ హక్కులను హరించే చర్యలను చూస్తూ ఊరుకునే పరిస్థితిలో లేదన్నారు. ఉద్యమాల ద్వారా, సమరశీల పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆగస్టు 20న సుల్తానాబాద్‌లో జరిగే ఏఐటీయూసీ నాలుగో జిల్లా మహాసభలో కార్మికుల సమస్యలు, హక్కుల పరిరక్షణపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని కార్మికులు, శ్రామిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సివిల్ సప్లై అధ్యక్షుడు ఎం.కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కడారి తిరుపతి, మున్సిపల్ కార్యదర్శి బి.పోషమల్లు, నాయకులు మహేష్, కె.నరేష్, కె.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, డి.సతీష్, డి.ఓదేలు తదితరులు పాల్గొన్నారు.



## వాలీబాల్ పోటీలతో విద్యార్థుల్లో ఉత్సాహం.

**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా:**

మంచిర్యాల: క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి అన్నారు. గురువారం మంచిర్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ శిక్షణ కేంద్రంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గడియారం శ్రీహరి మాట్లాడుతూ మంచిర్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ శిక్షణ కేంద్రంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గర్వకారణమన్నారు. జిల్లాలోని సుమారు ఎనిమిది పారిశ్రామిక శిక్షణ సంస్థలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని సూచించారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ శిక్షణ కేంద్రంలో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ముఖ్యంగా ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు ఇతర సమస్యలను మేయర్ ధరణి మధుకర్ సహకారంతో మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్‌సాగర్‌రావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని గడియారం శ్రీహరి తెలిపారు. పోటీల్లో జన్నారం ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ రమేష్, వరంగల్ ప్రిన్సిపాల్ రమేష్, టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్‌కుమార్, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యదర్శి సుధాకర్, టీఎన్జీవో కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, సహాయ అధ్యక్షులు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యురాలు సాహితి, పారిశ్రామిక శిక్షణ సంస్థ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక







## పావలా శ్యామల కూతురికి 'మా' అండ.. ఏడాది పాటు ఫిజియోథెరపీ, ఆ తర్వాత మాత్రం.. !

సీనియర్ నటి పావలా శ్యామల ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆమె మరణంతో కుమార్తె మాధవి ఒంటరిగా మిగిలారు. ఇప్పటికే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మాధవి పరిస్థితిపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మాధవి బాధ్యతను 'మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్' (మా) తీసుకుంటుందని నటుడు రఘుబాబు గతంలో వెల్లడించారు. తాజాగా 'మా' ఈసీ సమావేశంలో మాధవి భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు నటి, 'మా' జాయింట్ సెక్రెటరీ కరాటే కళ్యాణి వెల్లడించారు. మంచు విష్ణు అధ్యక్షతన ఇటీవల 'మా' ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పావలా శ్యామలకు నివాళులు అర్పించిన అనంతరం ఆమె కుమార్తె మాధవి పరిస్థితిపై చర్చించినట్లు కరాటే కళ్యాణి తెలిపారు. మాధవి ప్రస్తుతం నిస్సహాయ స్థితిలో ఉన్నందున ఆమెకు అవసరమైన వైద్య సహాయం అందించాలని కమిటీ నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటికే ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు చేయించామని, వైద్యులు ఆమె ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారని తెలిపారు. మాధవికి ఎంత ఖర్చయినా సరే ఏడాది పాటు ఫిజియోథెరపీ చేయించాలని 'మా' నిర్ణయించినట్లు కరాటే కళ్యాణి వెల్లడించారు. ఆమె తిరిగి తన కాళ్లపై తాను నడిచే స్థాయికి తీసుకురావడమే లక్ష్యంగా ఈ చికిత్స అందించనున్నట్లు తెలిపారు.



## అనుపమ పరమేశ్వరన్ బ్రేకప్ స్టోరీలో ట్విస్ట్.. ఆ 'అపరిచితుడు' ఎవరు?

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి గత కొంతకాలంగా సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఆసక్తికరమైన వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఓ ప్రముఖ యువ హీరోతో ఆమె ప్రేమలో ఉందని, ఆ తర్వాత ఇద్దరి మధ్య బ్రేకప్ జరిగిందంటూ రకరకాల కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఇప్పటివరకు ఈ వార్తలపై అనుపమ పెద్దగా స్పందించలేదు. తాజాగా ఆమె తన గత రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. అనుపమ తన గత ప్రేమ గురించి మాట్లాడుతూ.. తాను ఒక సమయంలో 'టాక్సిక్ రిలేషన్‌షిప్'లో ఉన్నానని వెల్లడించినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ బంధంలో తనకు ఎదురైన అనుభవాలు తనను ఎంతో బాధించాయని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తన మాజీ ప్రియుడు మొదట్లో ఒక వ్యక్తిలా కనిపించినప్పటికీ, ఆ తర్వాత పూర్తిగా మరో వ్యక్తిలా తన అసలు స్వభావాన్ని చూపించాడని అనుపమ పేర్కొన్నట్లు సమాచారం. అనుపమ చేసిన వ్యాఖ్యల్లో మరో ఆసక్తికరమైన విషయం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తన ఎక్స్ లవర్ తన కెరీర్ విషయంలో కూడా ఆంక్షలు విధించేవాడని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. సినిమాల ప్రమోషన్స్‌కు వెళ్లడం విషయంలో కూడా తనను నియంత్రించేవాడని, తన వృత్తిపరమైన విషయాల్లో జోక్యం చేసుకునేవాడని అనుపమ వెల్లడించినట్లు ప్రచారం జరుగుతోంది. హీరోయిన్‌గా వరుస సినిమాలతో బిజీగా ఉన్న సమయంలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం తనకు చాలా ఇబ్బందికరంగా అనిపించిందని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. ఒక రిలేషన్‌షిప్‌లో ప్రేమతో పాటు వ్యక్తిగత స్వేచ్ఛ కూడా ముఖ్యమని ఆమె అభిప్రాయపడినట్లు సమాచారం.

## కొలమానం లేని సరదాలు

అగ్ర దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ సంస్థ తెరకెక్కిస్తున్న చిత్రం 'రోమాంచకం'. సుమంత్‌ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా వేణుగోపాల్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ప్రణయ్‌రెడ్డి వంగా నిర్మాత. సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగం పెంచారు. బుధవారం టైటిల్ సాంగ్‌ను విడుదల చేశారు. 'ఈ లోకం ఎంతో కొత్తగా, మారిపోయే ఈ దినం, లోకంలో ఉందీ కేవలం నువ్వు నేను ఇద్దరం, గడియారం లేని సమయాలు, కొలమానం లేని సరదాలు, అంతా మనకు సొంతాలు' అంటూ చంద్రబోస్ రచించిన ఈ పాటకు వాసుకీ వైభవ్ స్వరాల్ని అందించారు. మెలోడీ ప్రధానంగా ఈ పాట సాగింది. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలబోసిన కథాంశమిదని మేకర్స్ తెలిపారు.

## 'రాకా'లో గిరిజన రాణిగా?

అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సైన్స్ ఫిక్షన్ మూవీ 'రాకా' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నది. పురాణ, వేద, వర్తమాన కాలాల్ని అనుసంధానిస్తూ సాగే కథాంశమిదని, పునర్జన్మ, ప్రతీకారం అంశాలు ప్రధానంగా ఉంటాయని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో దీపికా పడుకోన్ కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే కథారీత్యా మరో ఇద్దరు నాయికలకు చోటుందని చెబుతున్నారు. బాలీవుడ్ నుంచి వెలువడుతున్న వార్తల్ని బట్టి ఈ సినిమాలో జాన్వీకపూర్, రష్మిక మందన్న కిలక పాత్రల్లో కనిపించబోతున్నారని తెలిసింది. వారి పాత్రల తీరుతెన్నుల గురించి కూడా బాలీవుడ్ మీడియాలో ఆసక్తికరమైన కథనాలొస్తున్నాయి. జాన్వీకపూర్ గిరిజన రాణి పాత్రలో కనిపిస్తుందని, 'రాకా' కథా ప్రపంచంలో ఆమె పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుందని చెబుతున్నారు. ఇక రష్మిక మందన్న పురాణకాలం నాటి రక్షకురాలి పాత్రలో కనిపిస్తుందని సమాచారం. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలేనా? వీటిలో ఏమైనా వాస్తవం ఉందా? అనే విషయాల్లో స్పష్టత రావాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సిందే అంటున్నారు.

## ఏ ఆడకూతురులో అయినా నా కూతురిని చూసుకుంటా!

రవితేజ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'ఇరుముడి'. తండ్రీకూతుళ్ల అనుబంధం ప్రధానంగా సాగే కథ ఇది. శివ నిర్వాణ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించింది. ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకురానుంది. బుధవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. తండ్రీకూతుళ్ల నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం భావోద్వేగభరితంగా సాగింది. ఊరిలో జరిగిన కొన్ని సంఘటనలు ఓ తండ్రి జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయి? కూతురితో పాటు ఊరిలోని ఆడపిల్లల రక్షణ కోసం ఆ తండ్రి ఎలాంటి నిర్ణయాల్ని తీసుకున్నాడనే అంశాలతో ట్రైలర్ ఎమోషనల్‌గా సాగింది.

'నాకో బలహీనత ఉంది. ఏ ఆడకూతుర్లో అయినా నా కూతురిని చూసుకోవడం..దాని జోలికి రాకు' అనే డైలాగ్ కథ తాలూకు భావోద్వేగాల తీవ్రతకు అద్దం పట్టింది. అయ్యప్ప దీక్ష నేపథ్యం కథకు కొత్తదనాన్ని తీసుకొచ్చింది. ప్రియాభవానీశంకర్, సాయికుమార్, బేబీ నక్షత్ర తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవీ ప్రకాష్‌కుమార్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: శివ నిర్వాణ.







## కొండగట్టు హుండీ లెక్కింపులో డమ్మీ నోట్లు కలకలం



**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం ఆగస్టు 13::**

జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలంలోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో భారీగా డమ్మీ నోట్లు బయటపడటం కలకలం రేపింది. 13 హుండీలు, 80 రోజులకు సంబంధించిన కానుకలను లెక్కించగా రూ.1.62 కోట్లకు పైగా ఆదాయం నమోదైంది. లెక్కింపు సందర్భంగా సుమారు రూ.2.50 లక్షల విలువైన ఐదు బెండళ్ల డమ్మీ నోట్లు గుర్తించారు. డమ్మీ నోట్లను ప్రత్యేకంగా వేరు చేసి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై భక్తుల్లో చర్చనీయాంశంగా మారగా, దేవస్థానం అధికారులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రపంచ అవయవ దాన దినోత్సవంపై అవగాహన సదస్సు

**అవయవదానం ద్వారా మరొకరికి పునర్జన్మ ఇవ్వొచ్చు**




**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

ప్రపంచ అవయవ దాన దినోత్సవం సందర్భంగా మంథని జేఎన్‌టీయూ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్‌పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జేఎన్‌టీయూ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవయవదానం సమాజానికి ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని కోరారు. మనిషి మరణించిన తర్వాత మట్టిలో కలిసిపోయే అవయవాలను దానం చేయడం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని అన్నారు. ముఖ్యంగా నేత్రదానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని పేర్కొన్నారు. అవయవదానంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఫౌండేషన్ సలహాదారు, విశ్రాంతి ప్రధాన నిర్వాహణాధికారి నూక రమేష్, మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య, జేఎన్‌టీయూ వ్యాయామ విద్యా నిర్వాహకులు కృష్ణారెడ్డి, విద్యార్థినీ విద్యార్థుల పాల్గొన్నారు.

## కోడి పందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

**16 మంది అరెస్ట్.. రూ.24,040 నగదు, 18 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13: కోడి పందేల పేరుతో బెట్టింగ్ నిర్వహిస్తున్న స్థావరంపై రామగుండం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి 16 మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి నాలుగు కోళ్లు, 45 కత్తులు, 18 ద్విచక్ర వాహనాలు, 12 మొబైల్ ఫోన్లు, రూ.24,040 నగదును స్వాధీనం చేసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ పరిధిలోని నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధి వేమనపల్లి మండలం కల్లెంపల్లి గ్రామ శివారులో బుధవారం అర్ధరాత్రి ఈ దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ నేతృత్వంలో ఎస్సై రమేష్, నీల్వాయి ఎస్సై నాగరాజు, సిబ్బంది కలిసి దాడి చేపట్టారు. పట్టుబడిన వారిని, స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులు, ద్విచక్ర వాహనాలను తదుపరి చట్టపరమైన చర్యల కోసం నీల్వాయి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.పట్టుబడిన వారు: కుడిమెత సాయి, జన్నె కమలాకర్, బంద్రకంటి కోటేష్, తేలిగె సాయి, చౌదరి తిరుపతి, ఆత్రం సందీప్, మొగిలి మల్లేష్, మంచాల హనుమంతు, ఎనుముల మధుకర్, మానేపల్లి రాజన్న, మానేపల్లి విలాస్, కీర్తి లక్ష్మణ్, కార్పేట తిరుపతి, దందేర మహేష్, సతిపతి రాజశేఖర్, దోమల మల్లేష్.

**చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు: సీపీ**

ప్రభుత్వం నిషేధించిన, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా హెచ్చరించారు. కోడి పందేలు, జూదం, బెట్టింగ్ వంటి కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు స్థావరాలు ఏర్పాటు చేయడం, నిర్వహించడం, సహకరించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీపీ తెలిపారు.



# శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సీపీ

### పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి..

### శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించేది లేదు

**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మంచిర్యాల జోన్ పరిధిలోని శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న



కమిషనర్ ముందుగా పరిసరాలను పరిశీలించి పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వివిధ నేరాలకు సంబంధించి స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని ఆదేశించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని అమలు చేస్తూ అన్ని రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని సూచించారు. స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించిన ఆయన దర్యాప్తులో ఉన్న కేసులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, నిందితుల అరెస్టులు, పెండింగ్ కేసులు, వాటి పెండింగ్‌కు గల కారణాలను ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్ఐ సంతోష్‌లను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు. విధుల్లో ఉన్న బ్లూకోట్స్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి వారి స్థాన వివరాలు, విధుల గురించి తెలుసుకున్నారు. కోర్టు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడి వారి విధులు, ఆ రోజు కోర్టులో విచారణకు ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**కనిపించేలా పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి**

కనిపించేలా పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ అంబర్ కిశోర్ ఝా సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేకుండా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. తనిఖీలో శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రం లో తిరంగా ర్యాలీ



**జగిత్యాల ప్రతినిధి :: అర్జున్ సమాచారం ఆగస్టు 13::**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధాన్ పాల్ సూర్య నారాయణ హాజరై ర్యాలీని ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా హార్ ఘర్ తిరంగా ర్యాలీ చెప్పట్టడం జరిగిందన్నారు. ప్రజలలో దేశభక్తి ని పెంచడమే లక్ష్యంగా, దేశం కోసం పోరాడిన వ్యక్తులను స్మరించుకోవడం కోసం ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. 2047 వరకు ప్రపంచంలో భారత దేశాన్ని విశ్వగురువుగా ఎదగడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పంతో ముందుకెళుటున్నారన్నారు. జెండా పట్టుకుంటే ర్యాలీ అవుతుంది. గుండెలో ఉంటే దేశ భక్తి అవుతుందన్నారు. ప్రతి ఇక్క5పౌరుడు తమ ఇంటిపై జాతియ జెండాను ఎగురవేయలని పిలుపునిచ్చారు.

## స్వామివారి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలి

**ఆహ్వాన పత్రం అందజేసిన ఆలయ నిర్వాహకులు**



**కమాన్‌పూర్, ఆగస్టు 13:**

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరాహస్వామి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాగూర్‌కు గురువారం ఆలయ చైర్మన్ ముస్త్యాల దామోదర్, ఈవో కే. కాంతారెడ్డి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు స్వామివారి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆహ్వాన పత్రం అందజేసిన వారిలో ఆలయ ప్రధాన అర్చకులు కలకుంట్ల వరప్రసాద్, డైరెక్టర్లు కొంతం శ్రీనివాస్, బొజ్జ సతీష్, చాట్ల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే రామగుండం మేయర్ మహంకాళి స్వామికి సైతం స్వామివారి జయంతి ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డీఏలను విడుదల చేయాలి**



**పెద్దపల్లి ప్రతినిధి, అర్జున్ సమాచార్, ఆగస్టు 13:**

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండల నాయకులు గురువారం తహసీల్దార్ ముస్త్యాల వాసంతికి వినతిపత్రం అందజేశారు. పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని, జీవో 25ను సవరించాలని తదితర డిమాండ్లను వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా పీఆర్సీ ప్రకటించకుండా, ఆరు డీఏలను పెండింగ్‌లో ఉంచి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ బాధ్యతలను నిర్వహిస్తూ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఉద్యోగులు, విద్యార్థులకు విద్యా సేవలు అందిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూఎస్‌పీసీ నాయకులు షేక్ శంషోద్దీన్, వి. మల్లేశ్వర్ రావు, జి. రమేష్, కె. సదయ్య, కె. రాజు, రాజనర్సు, మునీష్, రజినీవందన, బి. రేణుక, జి. స్రవంతి, జి. విజయ, భరత్ కుమార్ శంకర్, ఈశ్వరయ్య, ఎం. రాజు పాల్గొన్నారు.

## పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లు.

**అర్జున్ సమాచారం.జులై 13. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.**

బెల్లంపల్లి: క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా పేద క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా నిలవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. గురువారం బెల్లంపల్లి వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఉచిత పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహారం తీసుకోవడం ద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో క్షయ వ్యాధితో బాధపడుతున్న పేదలకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు సహకారం అందించాలని కోరారు. క్షయ వ్యాధిగ్రస్తులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు మరింత మంది ముందుకు వచ్చి పోషకాహార కిట్లు అందించాలని పిలుపునిచ్చారు. ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ ప్రధానమంత్రి క్షయ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ మిత్రలుగా నమోదు చేసుకున్న దాతలు క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార సహాయం అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలో మరింత మంది నిక్షయ్ మిత్రలుగా నమోదు కావాలని, క్షయ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రవి, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, కాకిరాల వెంకటేశ్వర్లు, నాందేవ్, శ్రీనివాస్, నేత్ర వైద్య విభాగం అధికారి శంకర్, హెపటైటిస్ కార్యక్రమం బాధ్యులు మధుబాబు, లెక్కల అధికారి మురళి, క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమం సీనియర్ చికిత్స పర్యవేక్షకులు శ్రీపెల్లి శశికాంత్, ప్రయోగశాల సాంకేతిక నిపుణులు యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు కుక్కల నర్సయ్య, మెరుగు ప్రభాకర్, రాజమల్లు, రమేష్ పాల్గొన్నారు.



Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.